సిపిఐ కార్యాలయానికి టీవీ వితరణ

విశాలాంధ్ర - తిరుపతి : సిపిఐ తిరుపతి జిల్లా కార్యాలయానికి హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టీవీ ని విరాళంగా బహూకరించారు. ఈ టీవీని జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కార్యదర్శి మురళికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య ,రాధాకృష్ణ, ఏఐటీయూసీ నాయకుల యస్.డి.రవి, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ.బాబు .జె.గణేష్ ఎస్. సందీప్ కే.కృష్ణయ్య పి .మునికృష్ణ జే .హరి .చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించండి : ఎమ్మెల్సీ అభ్యర్థి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వచ్చే ఏడాది మార్చి నెలలో జరుగనున్న శాసనమండలి ఎన్నికల్లో ప్రోగెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) అభ్యర్థులను గెలిపించాలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నియోజక వర్గం నుంచి పట్టభద్రుల అభ్యర్థిగా తాను... ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థిగా పొక్కిరెడ్డి బాబు రెడ్డి పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును పీడీఎఫ్ అభ్యర్థులకు వేసి తమను గెలిపించాలని కోరారు. తాము ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకం కాదని... అలా గని అనుకూలమూ కాదన్నారు. తమది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పట్టభద్రుల పక్షమన్నారు. తమను గెలిపిస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యలతో పాటు అసంఘటితరంగం కార్మికులు, రైతుల సమస్యలపై శాసనమండలిలో వాణి వినిపించి... వారికి న్యాయం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఇక రాష్ట్రంలో ప్రస్తుతం 65వేల మంది ఒప్పంద, 2.45లక్షల మంది తాత్కాలిక, పొరగు సేవల సిబ్బంది పని చేస్తున్నారని చెప్పారు. జగన్ తన పాదయాత్ర సందర్భంగా ఈ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరణ చేస్తామనిహామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. వీరికి ఉద్యోగ భద్రత లేక... జీతాలు చాలక అనేక ఇబ్బందులు పడుతున్నారని మీగడ వెంకటేశ్వరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒడిశాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఇటీవల తన జన్మదినం పురస్కరించుకుని 65వేల ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక పంజాబ్, రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే గుజరాత్ లో సీపీఎస్ రద్దు చేస్తామని ఆప్ అధినేత కేజ్రీవాల్ హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ప్రియాంక గాంధీ కూడా ఇదే హామీ ఇచ్చారన్నారు. తాము అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన జగన్... అధికారంలోకి వచ్చాక మాట తప్పారన్నారు. సీపీఎస్ కోసం ఉద్యమిస్తున్న ఉద్యోగులను కర్కశంగా అణచి వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యమంలో పాల్గొన్నందుకు వందలాది మందిని అరెస్టు చేయడంతో పాటు సుమారు 10వేల మందిపై అక్రమ కేసులు బనాయించిన ఘనత జగన్ సర్కారుకు దక్కిందన్నారు. ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ఆయన డిమాండు చేశారు. పాఠశాలల్లో సర్దుబాట్లు ఆపాలన్నారు. మార్చి నెలలో జరిగే శాసనమండలి ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తే ఈ సమస్యలపై పోరాటం చేసి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీసీఎం నేతలు షరీఫ్, అంగేరి పుల్లయ్య, గంధం మణి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

విశాలాంధ్ర - గూడూరు : ఏబీవీపీ గూడూరు శాఖ ఆధ్వర్యంలో గూడూరు నారాయణ కళాశాల ఆవరణంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీ బాయి జీవించినది 29 సంవత్సరాలే అయినా ఆమె జీవితం ఓ ఒరవడి, సాహసం, సదా అవరోధాలు, అవమానాలు వెంబడించినా ప్రాణం ఉన్నంత వరకు ఆంగ్లేయులకు వ్యతిరే కంగా పోరాడిన యోధురాలన్నారు. 1857 లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన తొలి స్వతంత్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించిన ఘనత ఝాన్సీ లక్ష్మి బాయికే దక్కిందన్నారు. అటు వంటి మహోన్నతుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. విద్యార్థులు ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహించడం చాలా అభినందనీయమని ఏబీవీపీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఝాన్సీ లక్ష్మీబాయి జీవితచరిత్ర తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ తిరుపతి జిల్లా హాస్టల్ కన్వీనర్ చిన్న, జిల్లా ఏబీవీపీ టెక్నికల్ కన్వీనర్ కార్తీక్, డివిజన్ కార్యదర్శి ప్రశాంత్, నగర్ కార్యదర్శి శంకర్, రోషన్, చైతన్య, శివ, లోకేష్, మనోజ్, జయకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలకు బీరువా వితరణ

విశాలాంధ్ర - గూడూరు : వైజేపీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని ఆ క్లబ్ పాస్ట్ రీజన్ చైర్మన్ ఆర్ వి. రావు తెలిపారు. శనివారం గూడూరు పట్టణంలోని అరుంధతీ యవాడ ప్రాంతంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు ఎస్ఎల్ఎన్. స్వామి దాతృత్వంతో బీరువాను క్లబ్ ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాత చేయూత అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యకుడు రవీంద్రారెడ్డి క్లబ్ ప్రతినిధులు విజయకుమార్, వెంకటేశ్వర్లు, భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకటక్రిష్ణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వెల్లువలా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : సీఎం జగనన్న పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ వెల్లువలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ లో మహాపాదయత్ర నిర్వహించారు. మోహిత్ రెడ్డి గడపగడపకు పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.సర్పంచ్ కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ఎంపీపీ కి ఘనంగా స్వాగతం పలికారు.సీఎం జగనన్న పాలన పట్ల ప్రజాదరణ వెల్లువెత్తింది.ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు గత పాలకుల కన్నా మెరుగ్గా పరిపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. మునుపెన్నడూ ఇలా కొనసాగించిన నాయకులను చూడలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు.

మూడు ప్రాంతాల్లో 85ఎర్రచందనం దుంగలు స్వాధీనం

9మంది స్మగ్లర్లు అరెస్టు : 4టూ వీలర్లు, ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ స్వాధీనం

విశాలాంధ్ర - తిరుపతి: పాపనాశనం, తిరుమల ఘాట్ రోడ్డు పరిధిలో 85ఎర్రచందనం దుంగలు, నాలుగు ద్విచక్రవాహనాలు, మరో అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ లను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి 9మంది స్మగ్లర్లను అరెస్టు చేశారు. కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ అధ్వర్యంలో టాస్క్ ఫోర్సు ఎస్పీ మేడా సుందరరావు ఆదేశాల మేరకు ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన మూడు బృందాలు శుక్రవారం రాత్రి నుంచి తిరుమల, పాపనాశనం ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఒక టీమ్ పాపనాశం పరిధిలో 30ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో టీమ్ తిరుమల నుంచి తిరుపతికి వచ్చే ఘాట్ రోడ్డులోని 7వమైలు వద్ద కొంత మంది ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతుండగా చుట్టుముట్టారు. వీరి నుంచి 30ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి 8మంది స్మగ్లర్లను అరెస్టు చేశారు. వీరి నుంచి నాలుగు మోటారు సైకిళ్లు, ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్ స్వాధీనం చేసుకన్నారు. పట్టుకున్నవారందరూ స్థానికులు కాగా, వారిని పెంచలయ్య (49), పరంధామయ్య (45), సందూరి సుబ్రమణ్యం (36), బోయలగడ్డ మునస్వామి (68), మంకు వరదరాజులు (60), నారగంటి మురళి (45), కొండారెడ్డి చెంగల్రాయుడు (36), మల్లికార్జున (25) ఉన్నారు. అదే విధంగా మరో టీమ్ తిరుమల నుంచి తిరుపతి వచ్చే మార్గంలో 6వ మైలు వద్ద కొంతమంది ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతుండగా టాస్క్ ఫోర్సు టీమ్ చుట్టుముట్టే ప్రయత్నం చేసింది. అందులో ఒకరిని అరెస్టు చేయగా, అతనిని ఆరుముల్ల శ్రీనివాసులు (24)గా గుర్తించారు. వీరి నుంచి 25దుంగలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 85 ఎర్రచందనం దుంగలు 1.5టన్నుల బరువు ఉన్నాయని, వీటి విలువ రూ.1.20కోట్లు ఉంటాయని సీఐ తెలిపారు. పారిపోయిన స్మగ్లర్ల కోసం గాలింపులు చేపట్టినట్లు తెలిపారు. టాస్క్ పోర్సు పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కళాకారుల కుటుంబాలు విద్యావంతులు కావాలన్నదే జగనన్న ఆశయం: డిప్యూటీ సీఎం

తిరుపతిలో ఘనంగా జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నా రని డాక్టర్ అంబేద్కర్ ఆశయం చదివే సంపద అన్నారని ఆ మేరకు ప్రాధాన్యత ఇస్తున్నారని డిప్యూటీ సీఎం జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణ స్వామి అన్నారు. మన ప్రాచీన సంస్కృతి సాంప్రదాయ కళ లను భావితరాలకు అందించడమే లక్ష్యంగా ఒక కళాకారునిగా కళాకారులకు అండగా ఉంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖా లిమంత్రి శ్రీమతి ఆర్ కే రోజా అన్నారు.శనివారం ఉదయం స్థానిక మహతి ఆడిటోరియంలో జగనన్న స్వర్ణోత్సవ సాం స్కృతిక సంబరాలు నేటి నుంచి మూడు రోజులు (19,20,21) వివిధ కళారూపాలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించే కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మంత్రి ఆర్కే రోజా, ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం, అతిథులుగా తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ గురుమూర్తి, శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, సంస్కృతిక శాఖ చైర్మన్ వంగపండు ఉషా, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ , డైరెక్టర్ మల్లికార్జున్ రావు , సినీ డైరెక్టర్ ఆర్కే సెల్వమణి జ్యోతిని వెలి గించి, నటరాజ విగ్రహానికి పూలమాలలు సమర్పించి , ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.సంగీత నాట్య జానపద కళల పోటీల న్యాయ నిర్ణేతలుగా అనిత కృష్ణ , ఉషారాణి , ఉమామ ధుబాల, రవి శంకర్ రెడ్డి కొండా రవి, శరత్ చంద్ర లు పోటీల అనంతరం విజేతలను నిర్ణయించ నున్నారు.ఈ కార్యక్రమ నిర్వహణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి సీఈవో మల్లికార్జున రావు, విజయవాడ నాట్య కళాశాల ప్రిన్సిపల్ ముని కుమార్ వారి సిబ్బంది నిర్వహిస్తు న్నారు.ఈ కార్యక్రమంలో జాయి ంట్ కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి ,సెట్విన్ సీఈవో మురళి కృష్ణ , స్థానిక కళాకారులు రాయలసీమ జిల్లాల నుండి పోటీలలో పాల్గొనడానికి వచ్చిన కళాబృందాలు ఉన్నారు. సమావేశ అనంతరం 3 రోజులపాటు జరపనున్న పోటీలు మహతి ఆడిటోరియంలోపల కూచిపూడి భరతనాట్యం ఆంధ్ర నాట్యం పోటీలు మహతి ఆడిటోరియం (యోగ సెంటర్ మినీ మహతి) లోసంగీత పోటల పోటీలుమహతి ఆడిటోరియంవెలుపలస్టేజిపైజానపదనృత్యాలుకోలాటాలపై పోటీలు ప్రారంభమయ్యాయి.

నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర తిరుపతి క్రైమ్ : ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిదిలోని కేఎల్ఎం గోల్డ్ కంపనీలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న అతను కంపెనీని మోసం చేసి బంగారు నగలతో పాటు కొంత నగదును కూడా దోచుకొని వెళ్ళిన నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్లో శనివారం ఆయన విలేకరితో మాట్లాడుతూ తిరుపతి పట్టణం కొర్లగుంట ప్రాంతంలో కె.ఎల్.ఎమ్ గోల్డ్ లోన్ ఫైనాన్స్ సంస్థను కొత్తగా ఏర్పాటు చేశారు. ఇంతకుముందు శ్రీకాళహస్తిలో జరిగినటువంటి పింక్ కేర్ బ్యాంక్ నేరం నకు సంబంధించి అదే తరహాలో ఇక్కడ కూడా జరిగింది. ఇదే సంస్థలో పని చేసే అసిస్టెంట్ మేనేజర్ శాంత కుమార్ ప్రజల దగ్గర నుంచి బంగారం కుదవ పెట్టుకొని వారికి డబ్బులు ఇచ్చే వ్యాపారం, కంపనీ తరపున చేస్తున్నాడు. ఇదే క్రమంలో దురాశ బుద్ధితో ప్రజలు డిపాజిట్ చేసిన బంగారాన్ని శాంత కుమార్ తన సొంత ప్రయోజనాలకు వాడుకునేవారు. అలాగే తన భార్య, స్నేహితుల పేరు పైన బంగారు నగలు కుదవ పెట్టి ఇతరుల బంగారాన్ని కూడా ఇతను తీసుకొని ఇతర ఫైనాన్స్ సంస్థలలో పెట్టి లోను డబ్బులు తీసుకొని అవకతవకలకు పాల్పడేవాడు. ఈ విషయాన్ని కంపెనీ పై అధికారులు గమనించి కంపెనీ లెక్కల కొరకు అధికారులు ఆడిట్ చేయడానికి వస్తారు అన్న సమాచా రాన్ని కంపనీవారు తెలపగా ఆడిట్ జరిగితే తన అవకతవకలు బయటపడతాయని గ్రహించి ఫైనాన్స్ సంస్థలో పెట్టినటువంటి ప్రజల, బంగారాన్ని, అతను భార్య బంగారాన్ని ఇదివరికే తన వద్ద ఉన్న లాకర్ కీ సహాయంతో తీసుకొని పారిపోయడు. ఈ సంస్థ లాకర్ కీసు రెండు ఉంటాయి. ఒకటి ఇతని దగ్గర ఉంటుంది మరియొక లాకర్ కీ వాళ్ళ హెడ్ ఆఫీస్ కు పంపవలసి ఉంటుంది. కానీ ఇతను సంస్థను మోసం చేయాలి, నగదు దొంగలించాలనే ఉద్దేశంతో రెండవ లాకర్ కీ ని పై అధికారులకు ఇవ్వకుండా ఇతర దగ్గరే ఉంచుకున్నాడు. ఆ రెండు లాకర్ కీ లను ఉపయోగించి ఆ లాక్కర్లో ఉన్నటువంటి బంగారాన్ని తీసుకొని బెంగళూరు, చెన్నై నగరాలకు పారిపోయాడు. నిందితుడు కుటుంబ సభ్యులను తీసుకొని పారిపోవడానికి తిరుపతికి వచ్చాడు. అతనిపై నిఘా ఉంచిన పోలీసులు శనివారం చాకచాక అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుండి సుమారు 1013.08 గ్రాముల బంగారాన్ని, లక్ష రూపాయలు నగదును స్వాధీనపరుచుకున్నారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించామ న్నారు. నిందితుడ అరెస్టు శక్తి స్వాధీనానికి సహకరించిన పోలీసులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సుప్రజా, డిఎస్పీలు మురళీకృష్ణ, నరసప్ప సిఐ శివ ప్రసాద్ రెడ్డి, ఎస్సై స్వాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు గుర్తించడానికి గడపగడప తిరుగుతున్నాం: మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర -పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డులో ఉన్న సమస్యలను గుర్తించడం కోసం గడవ గడప తిరుగుతున్నామని మున్సిపల్ చైర్మన్ హలీం భాష పేర్కొన్నారు ఆయన శనివారం రోజున కౌన్సిలర్లు మున్సిపల్ ఉద్యోగులు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పట్టణ పరిధిలోని 26 మరియు 27వ వార్డులలో గడపగడపకు తిరగడం జరిగింది గడప గడపలో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మున్సిపల్ చైర్మన్ అలీ భాష ప్రజలకు గడపగడప వివరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడవగడప తిరగడం వల్ల సమస్యలు గుర్తించి అప్పటికప్పుడే పరిష్కరించే అవకాశం ఉన్నందున ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు గడవగడపలో వస్తున్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రతి సచివాలయ పరిధిలో 20 లక్షల రూపాయలు నిధులు కూడా కేటాయించడం జరిగిందని ఈ నిధులు ద్వారా ఎప్పటికప్పుడు వార్డులలో సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలు సైతం అడుగడుగునా మా ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ స్థానిక కౌన్సిలర్లు నూర్జహాన్ రాఘవేంద్ర వైస్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షల విలువ చేసే ఎర్రచందనం దుంగలు సీజ్..

9 మంది తమిళ కూలీలు అరెస్టు..

- ప్రధాన సూత్రధారి వి. కోటకు చెందినవ్యక్తా...?

విశాలాంధ్ర - వి.కోట: మండల పరిధిలోని చిన్న శ్యామ ప్రాంతంలో శనివారం ఉదయం ఎర్రచందనం తరలిస్తున్న వాహనాన్నిసీజ్ చేసిన స్థానిక ఎస్సై రాంభూపాల్ వాహనంలోని సుమారు టన్ను బరువు ఉన్న 46 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే తమిళనాడు కు చెందిన 9 మంది కూలీలను అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే అన్నమయ్య జిల్లా సుందుపల్లి ప్రాంతంలో సేకరించిన ఎర్రచెందనం దుంగలను వి.కోట మీదుగా టాటా 207 వాహ నంలో తరలిస్తున్నారని అందిన ముందస్తు సమాచారం మేరకు స్థానిక ఎస్సై రాంభూపాల్ సిబ్బందితో కలసి నాకా బందీ పటిష్టం చేశారు. శనివారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో కే. ఎ. 51-3720 అనే నంబరు గల టాటా 207 వాహనం దానమయ్య గారి పల్లి వద్ద నున్న టోల్ గేటు తెప్పించే ప్రయత్నంలో వెంకటే పల్లి చిన్నశ్యామ గ్రామాల మధ్య పొలాల్లోకి తీసుకెళ్లడం గుర్తించిన పోలీసులు వెంబడించి వాహనాన్ని పట్టుకున్నారు. ఈ విషయమై శనివారం సాయంత్రం పలమనేరు డీఎస్పీ ఎన్. సుధాకర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి ఆదేశాల మేరకు అప్రమత్తమైన పోలీసులు ఎర్రచందనం దుంగలను వాహనాన్ని తమిళనాడుకు చెందిన 9 మంది కూలీలను అరెస్టు చేసినట్లు తెలిపారు. కాగా ఎర్రచందనం తరలింపు లో ప్రధాన సూత్రధారి వి. కోటకు చెందిన వ్యక్తిగా పేర్కొన్న డిఎస్పీ సుధాకర్ రెడ్డి అతని పేరు వెల్లడించలేదు. అన్నమయ్య జిల్లా సుందు పల్లి తదితర ప్రాంతాల్లో సేకరించే ఎర్రచందనం దుంగలను తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి ప్రాంతానికి తరలించి అక్కడ నుండి బయటదేశాలకు పంపే వారని అన్నారు.త్వరలో అతన్ని పట్టుకుని ఇంకా ఎవరెవరు ఇందులో ఉన్నారో తెలుసుకోవడంతో పాటు వీరికి ఎర్రచందనం అందిస్తున్న వారి వివరాలు సేకరించి అరెస్టు చేయనున్న ట్లు తెలిపిన ఆయన ప్రస్తుతం వాహనం డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పేర్కొ న్నారు. పట్టు బడిన వారిలో తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలై, వేలూరు జిల్లా లకు చెందిన పరిసరా లకు చెందిన 1.దొరైస్వామి.. 2.శంకర్.. 3.రమన్ .. 4. సెల్వం.. 5. తంగరాజ్.. 6. ఏలుమలై.. 7. ప్రకాష్.. 8.మాసలమలై.. 9. సుబ్రమణీలు గా గుర్తించారు. నిందితులను రిమాండుకు తరలించి కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసుకు తెలిపారు.

బాలికలపై లైంగిక దాడుల పై అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఎస్ఓఎస్ మరియు చైల్డ్ లైన్ వారు సంయుక్తంగా బాల బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని కోరుతూ చైల్డ్ సేఫ్టీ వీక్ లో భాగంగా అవగాహన కార్యక్రమం జరిగింది. స్థానిక తిరుపతి రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ వరకు బాలల హక్కులను కాపాడాలని మరియు ఆడపిల్లలపై జరిగే లైంగిక దాడులను అరికట్టాలని నినాదాలు చేస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్ లైన్ 109కి నోడల్ కోఆర్డినేటర్ జ్యోతి మాట్లాడుతూ చైల్డ్ లైన్ సే దోస్తీ లో భాగంగా వివిధ కార్యక్రమాలను చేస్తున్నట్లు వివరించారు. అలాగే తిరుపతి రైల్వే స్టేషన్ చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ చైల్డ్ లైన్ సే దోస్తీ వారోత్సవాలు భాగంగా రైల్వే స్టేషన్లో మరియు పాఠశాలలో చైల్డ్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ గురించి కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఎస్ నుండి శరవన్ కుమార్, జయలక్ష్మి, మాధవి, చైల్డ్ లైన్ నుండి అరుణ, పల్లవి, బాలాజీ శంకర్, మహమ్మద్, ఎస్ఓఎస్ పిల్లలు పాల్గొన్నారు.

వెంకట కళ్యాణ్ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని వాలాయనందా పురంకు చెందిన వెంకట కల్యాణ్ రాపూరు ఘాట్ రోడ్డు సిద్దేశ్వర కోనలోని జలపాతంలో శుక్రవారం గల్లంతైన విషయం తెలిసిందే. జలపాతం చూసేందుకు గూడూరు నుంచి శుక్రవారం ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ఆరుగురు స్నేహితులు వెళ్లారు. జలపాతం కింద ఉన్న గుండంలో (బావి) లో ఈత కొడుతూ వెంకట కళ్యాణ్ (25) గల్లంతయ్యాడు. సహచరులు రాపూరు పోలీసులకు సమాచారం అందించారు. యువకుడు వెంకట కళ్యాణ్ ఆచూకీ కోసం సాయంత్రం వరకూ గాలింపు చర్యలు చేపట్టారు. ఫలితం లేకపోవడంతో వెనుదిరిగారు. శనివారం ఉదయం గజ ఈతగాళ్లను పిలిపించి గాలించగా వెంకట కల్యాణ్ మృతదేహం లభ్యమైంది. ఆరు నెలల క్రితం గూడూరుకు చెందిన ఒక యువకుడు ఇదే జలపాతంలో మృతి చెందిన విషయం పట్టణ ప్రజలు మరువక ముందే మరొక విషాద సంఘటన చోటుచేసుకుంది. సిద్దేశ్వర కోన జలపాతం పర్యాటకులు, భక్తుల పాలిట మృత్యు కుహరంగా మారింది. ప్రతి మూడు నెలలకు ఒకరు మృత్యు ఒడిలోకి జారుకుంటున్నారు. అయినా సంబంధిత అధికారులలో చలనం లేదు. కేవలం ఈ ప్రాంతంలో ఈత కొట్టడం ప్రమాదకరం అనే బోర్డు మాత్రమే పెట్టి సరిపెట్టుకుంటున్నారు. మరొక విషాధ సంఘటన చోటుచేసుకోక మునుపే భక్తుల రక్షణ నిమిత్తం పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఆ దిశగా అధికారులు స్పందించాలి.

మహిళా వర్సిటీని సందర్శించిన ఉన్నత విద్యామండలి ముఖ్య కార్యదర్శి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు శనివారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నికే రోల్ మోడల్ గా ఉన్న శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మా లు, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. అనంతరం మీడి యాతో మాట్లాడిన శ్యామలరావు మహిళా విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున, రిజిస్ట్రార్ ఆచార్య డి.ఎం. మమత సంయుక్త ఆధ్వర్యంలో చాలా చక్కటి అభివృద్ధి కార్యక్ర మాల ను చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా వర్సిటీ ఎన్ఏఏసి, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగులలో మంచి స్థానం సంపాదించుకుందని కొనియాడారు. అంతేకాకుండా ఇన్నోవేషన్ ఎకో సిస్టంను బాగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఇంక్యుబేటర్స్ను స్థాపించడం వలన నూతన పారిశ్రామికవేత్తలకు అవకాశాలను అందిస్తుందని తెలిపారు. మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకొని రూరల్ ఉమెన్ కు వివిధ ప్రాజెక్టుల ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని చెప్పారు. యూనివర్సిటీలో బోధన, పరిశోధనా రంగం పటిష్టంగా ఉందని, పేటెంట్స్, ప్రాజెక్ట్స్ సాధించడంలో అధ్యాపకుల కృషి ఇతోదికమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట: ఆనం

విశాలాంధ్ర -వెంకటగిరి: ఆల్తూరుపాడు ప్రజల కోసం ప్రతి ఇంటికి నీటి కుళాయిల ఏర్పాటుకు మరియు - 26.20 లక్షలతో ప్రారంభించిన ఆనం రామనారాయణరెడ్డి తీర్థ పాడులో ఏర్పాటుచేసిన సచివాల యం భవన ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతీర్థంపాడు నక్కల కాలనీ వద్ద తో - తీర్థంపాడు ప్రతి ఇంటికి నీటి కుళాయి కోసం నిధులు- 37.53 లక్షలతో నిర్మించిన పనులను ప్రారంభించి నారు మహాసముద్రము గ్రామ ప్రజలకు ప్రతి ఇంటికి నీటి కుళాయిల కోసం మరియు నిర్మాణాన్ని - (38.50 లక్షలు) ప్రారంభించిన వెంకటగిరి నుంచి మోపూరు పాయింటు వయా తీర్థంపాడు, ఆల్తూరుపాడు నుండి కిలోమీటర్లు 3/6 వరకు 8/0 ప్రత్యేక మరమ్మత్తుల కొరకు 85 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్ ప్రారంభించిన మహాసముద్రం ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం - 40.50 లక్షలతో, తీర్థంపాడు %యా% కాలనీ పాఠశాల కోసం 43 లక్షలతో పూర్తి చేసిన పనులను ప్రారంభించి నారు తీర్థం పాడులో 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించిన తీర్థం పాడు జిల్లా పరిషత్ హై స్కూల్ అభివృద్ధి పనులకు 42.00 లక్షలు.గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం... దక్కిలి మండలం తీర్థంపాడు సచివాలయ పరిధిలోనీ 1077 నివాస గృహాలకు.. నవరత్నాలు వైఎస్ఆర్ సంక్షేమ పథకాల ద్వారా 4194 మంది లబ్ధిదారులకు 10 కోట 24 లక్షల 19 వేల 753 రూపాయలు వారి ఖాతాలకు జమ చేశామన్న విషయం సగర్వంగా తెలియ చేస్తున్నా.నూతన రైతు భరోసా కేంద్రానికి - 21.80 లక్షలు కేటాయించాం..హెల్త్ వెల్నెస్ సెంటర్ కు - 17.50 లక్షలు మంజూరు చేశాం.119 లక్షల రూపాయల జేజేఎం %డ% నాబార్డు నిధులతో పనులు చేపట్టాం.నాడు నేడు ద్వారా ఫేస్ ద్వారా మొత్తం 96.50 లక్షలు మంజూరు చేశాం.గడచిన మూడేళ్లుగా మూడు గ్రామ పంచాయతీలలో సిసి రోడ్ల కోసం 201 లక్షలు... సిసి డ్రెయిన్లు కోసం 172 లక్షలతో అభివృద్ధి.

ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- స్త్రీశిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ చైర్మన్ శైలజా రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం రోజున మహిళా దినోత్సవ సందర్భంగా లైబ్రేరియన్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ చైర్మన్ శైలజా చరణ్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఒక గంట సేపైనా లైబ్రరీ కి రావడం అలవాటు చేసుకో వాలని లైబ్రరీ దేవాలయం లాంటిదని, ఎన్నో సమస్యలకి లైబ్రరీలో సమాధానాలు దొరుకుతాయని, మనసు ఆహ్లాదంగా ఉండడానికి ప్రతి రోజు గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం వల్ల రెట్టింపు ఉత్సాహంతో ముందుకు జీవన విధానం సాగుతుందని ఆమె తెలిపారుజీవన విధానంలో లైబ్రరీలో పుస్తక పఠనం అనేది ఒక భాగం కావాలని ఆమె తెలిపారు. వయసుతో సంబంధం లేకుండా పుస్తక పఠనం చేయాలని ఆమె సూచించారు. ఇంత అత్యాధునిక పద్ధతుల్లో బోధన విధానం పెరిగినా కానీ, గ్రంథాలయాల విలువ ఎప్పుడూ డైమండ్ లా వెలుగుతూనే ఉంటుంది అని ఆన్లైన్లో దొరకని ఎన్నో పుస్తకాలు గ్రంథాలయాల్లో దొరుకుతాయని కాబట్టి గ్రంథాలయాల్లో పుస్తక పఠనం అనే అంశంపై ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించాలని శైలజ చరణ్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మోహన్, నాగవాండ్లపల్లి సర్పంచ్ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, మహిళా పోలీసు భవ్య,సంఘమిత్ర రాజశేఖర్, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం లు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు పిల్లలు పాల్గొన్నారు.

ఓఆర్ఐని పరిశీలించిన ఉన్నత విద్యామండలి ముఖ్య కార్యదర్శి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధనా సంస్థ (ఓఆర్ఐ) ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు శనివారం సందర్శించారు. సంస్థలో ఉన్న తాళపత్ర, కాగితపు రాతప్రతులను ఆసక్తితో తిలకించారు. ఆయా గ్రంథ కర్తలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాచ్య పరిశోధనా సంస్థలో గ్రంథాలు సంరక్షింపడే విధానం, స్కానింగ్ విధానం, గ్రంథ ముద్రణ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. సంస్థ ముద్రిస్తున్న ప్రతిష్టాత్మక జర్నల్ వాల్యూమ్స్, పుస్తకాలు ఎక్కడ విక్రయిస్తారో కూడా ఆరాతీశారు. ప్రాచ్య పరిశోధనా సంస్థ ప్రత్యేకతను సంచాలకులు డాక్టర్ సురేంద్రరెడ్డి వివరించారు. ఈ సంస్థలో సాగుతున్న పరిశోధనలను డాక్టర్ పి.సి. వెంకటేశ్వర్లు కూలంకషంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యకార్యదర్శితో పాటు వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి, రెక్టార్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్, డీన్లు, ప్రిన్సిపాల్స్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

విశాలాంధ్ర - పెద్దపంజాణి : పలమనేరు రెవిన్యూ డివిజనల్ అధికారి జి రామకృష్ణారెడ్డి పెద్దపంజాణి తాసిల్దార్ కార్యాలయాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆన్లైన్లో రైతులు పాసు పుస్తకాలు కొరకు దరఖాస్తు చేసుకున్న 7 అప్లికేషన్లు తాసిల్దార్ కార్యాలయంలో పెండింగ్లో ఉన్నందున వాటి వివరాలను తాసిల్దార్ హనుమంతును అడిగి తెలుసుకున్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు దరఖాస్తు చేసుకుంటే వాటిని వెంటనే పరిశీలించి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని,రిజెక్ట్ చేసిన దరఖాస్తులను సరైన కారణాలతో సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని స్థానిక వీఆర్వోలకు సూచించారు. అలాగే గ్రామస్తులు రైతులు సచివాలయాలకు వస్తే విఆర్ఓ చెబితే ఆన్లైన్ చేస్తాము అనే విషయాలు డిజిటల్ అసిస్టెంట్ చెప్పకూడదని అలా చెబితే ఇద్దరు పైన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.వీఆర్వోలు ఏ రకమైన అర్జీలు వచ్చిన ఆర్జీలను, పుస్తకాల్లో రాసి రికార్డు రూపంలో భద్రపరచాలని తెలిపారు.

నేడు నాయుడుపేటలో నూతన డిఎస్పి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర- నాయుడుపేట.: నాయుడుపేట కేంద్రంగా నూతనంగా డీఎస్పీ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించనున్నారు . గతంలో ఆర్డీవో కార్యాలయంగా వాడుకలో ఉన్న భవనాన్ని డిఎస్పి కార్యాలయానికి కేటాయించినారు. నాయుడుపేట నుంచి సూళ్లూరుపేటకు ఆర్డిఓ కార్యాలయం తరలించడంతో ఈభవనం గత కొద్దినెలలుగా ఖాళీగా ఉంది. ఈ కార్యాలయం ఏర్పాటుతో నాయుడుపేట పట్టణంలో ట్రాఫిక్ సమస్య కొంతవరకైనా తీరుతాది అన్న ఆశతో స్థానిక ప్రజలు ఉన్నారు. డీఎస్పీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా, ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణస్వామి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్. కిలివేటి సంజీవయ్య,ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, పాల్గొననున్నట్లు డిఎస్పి కార్యాలయం తెలియజేసింది.

విశాలాంధ్ర

చిత్తూరు జిల్లా

రాయలసీమ అభివృద్ధిని చంద్రబాబు అడ్డుకుంటున్నాడు

మా ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఐరాల :చంద్రబాబు నాయుడు రాయలసీమ అభివృద్ధిని అడ్డు కుంటున్నాడని పూతలపట్టు శాసన సభ్యులు ఎమ్మెస్ బాబు విమర్శించారు కర్నూలులో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యల ను పూతలపట్టు వైఎస్‌ఆర్సిపి శ్రేణులు తీవ్రంగా ఖండించారు ..శనివారం పూతలపట్టు వైఎస్‌ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబు మాట్లాడుతూ మూడు రాజధానుల విష యంలో చంద్రబాబు మాట్లాడుతున్న తీరును చూస్తుంటే బాధాకరంగా ఉందన్నారు .. చంద్ర బాబు నాయుడు సొంతంగా మాట్లాడేది వదిలి దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ లాగా వ్యవహరి స్తున్నాడని .. అసలు చంద్రబాబు నాయుడు వ్యాఖ్యాలను చూస్తుంటే పవన్ కళ్యాణ్ గుర్తొస్తున్నాడ న్నారని తెలిపారు .ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అబి వృద్ధి చెందాలని ఆలోచనతో మూడు రాజధానులు ఏర్పాటుకు చర్యలు చేపడుతుంటే చంద్ర బాబు అడ్డుకునే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు .. మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తలుచుకుంటేనీబ్రతుకు ఏమవుతుందో గుర్తుపెట్టుకో వాలని హెచ్చరిం చారు. దేశం మొత్తం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన ను హర్షిస్తుంటే చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై బురద జల్లెందుకు చేస్తున్న కుట్రను మానుకోవాలని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో ఐరాల మండలం కన్వీనర్ బుజ్జి రెడ్డి, పూతలపట్టు కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి,బంగారుపాళ్యం జడ్పిటిసి సోము, తవణంపల్లి ఎంపీపీ హరి రెడ్డి వైస్ ఎంపీపీ పట్నం ప్రతాపరెడ్డి,పూతలపట్టునియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐరాల జడ్పీ హైస్కూల్‌ని సందర్శించిన శైలజచరణ్‌రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలంలోని ప్రభుత్వ హై స్కూల్ ను సందర్శించిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ చైర్మన్ శైలజ చరణ్ రెడ్డి. ముందుగా మధ్యాహ్నం భోజన సమయంలో జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అలాగే పిల్లల తోకలిసి జగనన్నగోరుముద్దగా అందిస్తున్న మధ్యాహ్నం భోజనమును పిల్లలతో పాటు కలిసి కూర్చొని వారితోపాటేభోజనంతినడంజరిగింది. తర్వాత కొద్దిసేపు పిల్లలతో ముచ్చటించి గోరు ముద్ద పథకం ఎలా ఉందో అడిగి తెలుసుకుని మంచిగా పెడుతున్నారా లేదా రుచి ఎలా ఉందని అడగడంజరిగింది.పిల్లలు కూడా జగనన్న గోరుముద్ద గురించి అలాగే జగన్మో హన్ రెడ్డి పిల్లలకు చేస్తున్న సేవ గురించి తెలిపారు. తర్వాత పాఠశాల ఉపాధ్యా యులతో నిర్వ హిం చిన పిల్లలతో ముఖాముఖిలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పిల్లల కు ప్రభుత్వం చేస్తున్నటువంటి మంచి పనులు గురించి జగనన్న చేస్తున్న నాడు నేడు పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలనుఎలామార్పు చెందాయో ప్రత్యక్షంగా అందరూ చూస్తు న్నారని తెలియజేశారు.అలాగే పిల్లలకి అందిస్తున్న అమ్మఒడి ద్వారా ఆర్థికంగా బడులకు రాని పిల్లలు కూడా బడులకు వచ్చి చదువుకోవాలి అనే ఆలోచన రావాలని ఉద్దేశంతో అమ్మ ఒడి పథకం కూడా ఎంతో ఆసరాగాఉంటుందనితెలియజేశారు.ఈకార్యక్రమంలో ఐరాల మండలం ఎంపీపీ మోహన్, సర్పంచ్‌శ్రీనివాసులు,లైబ్రేరియన్‌సుజాత,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామస్తులు ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తులు

విశాలాంధ్ర- పాలసముద్రం: మండలంలోని వనదుర్గాపురం గ్రామానికి ఎన్నో సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ప్రజలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు దీంతో గ్రామస్తులంతా ఈ సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో రెండు రోజుల క్రితం అధికారులు గ్రామానికి ఉన్న రోడ్డు ను పరిశీలించారు వారు గ్రామస్తులకు రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్లను పొదలను తొలగిస్తే బస్సు సౌకర్యం కల్పిస్తామని అనడంతో శనివారం నాడు గ్రామస్తులంతా కలిసి రోడ్డు మరమత్తులు చేపట్టారు దీంతో బస్సు రావడానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరసింహారాజు రాష్ట్ర మానవ హక్కుల ఉపాధ్యక్షులు గురు ప్రసాద్ పెద్ద వరదయ్య చిన్న వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం దేవళంపేట కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయంలో ఉదయం స్వామి వారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అనంతరం అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్ర మాలు జరిపారు. కుమ్మరి శాలివాహన సంక్షేమ జిల్లా కమిటీ సభ్యుడు చీమలమర్రి గురుస్వామి వారి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతని సర్పంచ్ ఎస్. ఏ షూకూర్ అన్నారు. కల్లూరు పంచాయతీ పరిధిలో శనివారం జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. ఈ వోయుగంధర్ పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, వైసిపి నాయ కులు ఫయాజ్ ,షకీల్ ఉపాధ్యాయులు హనీఫ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుమ్మరి శాలివాహన సంక్షేమ జిల్లా కమిటీ సభ్యుడిగా చీమలమర్రి గురుస్వామి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: కుమ్మరి శాలివాహన సంక్షేమ జిల్లా కమిటీ సభ్యుడుగా పులిచెర్ల మండలం దేవళం పేటకు చెందిన చీమలమర్రి గురుస్వామిని నియమిస్తూ కలెక్టర్ హరి నారా యణన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాలివాహన సంక్షేమా నికి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర విద్యుత్, అటవీ భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ కాంపిటీషన్ కు ఎంపికయిన విశ్వం స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-తిరుపతి : ఈ రోజు ఎస్.వీ.యూ. క్యాంపస్ స్కూల్ లో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ - టెక్నాలజీ వారు నిరవహించిన 30% నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ కాంపిటీషన్లో తిరుపతి విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు ఏ.కరణ్ మరియు అయాన్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ కాంపిటీషన్ కు ఎంపిక అయారు. ఈ సందర్భంగా విశ్వం విద్యార్థులను అభినందిస్తున జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్, కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వ నాథ్ రెడ్డి.

ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పాలసముద్రం: మండలంలో శనివారం నాడు హౌసింగ్ పిడి పద్మనాభం పాలస ముద్రంలోని జగనన్న కాలనీని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని అధికా రులకు సూచించారు అదేవిధంగా లబ్ధిదారులకు బ్యాంక్ అధికారులతో మాట్లాడి బ్యాంకు రుణం అందేలా చూడాలన్నారు ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విద్యావతి హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ద్వారా రైతులకు డ్రిప్ పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వ్యవసాయ డ్రిప్ పరికరాలను సబ్సిడీ ద్వారా అందించడం జరుగుతుందని రైతు భరోసా కేంద్ర అధికారి . వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల పరిధిలోని కెంచన బల్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ చలపతి డ్రిప్ పరికరాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా సబ్సిడీ ద్వారా కావాల్సిన రైతులు తమ పాసుబుక్ ,ఆధార్, పొలం స్కెచ్, బోర్ సర్వీస్ నెంబర్, రేషన్ కార్డ్ తదితరాలతో రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నమోదు అయిన పది రోజుల్లోనే వ్యవసాయ పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓసి లకు 90 శాతం సబ్సిడీతో, ఐదు ఎకరాల పైబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ ,ఓసీలకు 70 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలు మానుకోవాలి: ఎస్పీ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలు మానేసి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని యనమలమంద దళితవాడలో నాటుసారా తయారీ,అమ్మకాల వల్ల కలిగే అనర్థాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూర్ జిల్లాలో సారా అత్యధిక శాతం లో కాచి అమ్మే గ్రామాల్లో యనమల మంద గ్రామం ఒకటిగా వుండేదన్నారు. ప్రస్తుతం పూర్తిగా మానేసిన సంఘట పై వారిని అభినందించారు. డిప్యూటీ సీఎంనారాయణస్వామి ప్రత్యేకంగా ఈ గ్రామాన్ని సందర్శించి అవగాహన కల్పించాలని చెప్పార న్నారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ కరోనా కాలం లో తెలిసీ తెలియక బతుకుతెరువు కష్టమై సారా కాశామని, అమ్మకాలు చేశామని తద్వారా కేసుల్లో బాధితులై తమ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని సహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేసారు.అదేవిదంగా కొందరు వ్యక్తుల మాట విని వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ ధ్వంసం కేసులో ఇరుక్కున్నామని తమను కేసుల నుంచి తప్పించాలని కోరారు.ఈ విషయమై ఎస్పీ మాట్లాడుతూ సహాయం చేయడానికి ప్రయత్నిస్తానని చెప్పారు.అలాంటి వ్యతిరేక కార్యకలాపాలు పునరావృతం అయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.అనంతరం విద్యార్థులకు క్రికెట్‌కిట్ అందించారు.ఈ కార్యక్రమంలో నగరి డిఎస్పీ రవికుమార్,కార్వేటినగరం సిఐ చంద్రశేఖర్,ఎస్బి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సైలు గోపి,షేక్ షావలి,దస్తగిరి,జెడ్పిటీసీ సభ్యులు సుకుమార్,పద్మనాభ రెడ్డి,బట్టే సుబ్రమణ్యం,లోకనాధ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి కృషి : డిఆర్ఓ,జడ్‌పిసిఈఓ

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ రాజశేఖర్ తెలిపారు. శనివారం డిఆర్ఓ ఛాంబర్ లో అల్ప సంఖ్యాక వర్గాలసంక్షేమము కొరకు ప్రధాన మంత్రి నూతన 15 సూత్రాల కార్యక్రమ అమలు, మైనార్టీ సంక్షేమం పై జిల్లా స్థాయి కమిటీ సమావేశం సంబంధిత శాఖల అధికారులు, మైనారిటీ నాయకులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి సమీక్ష నిర్వహించారు. డి ఆర్ ఓ మాట్లాడుతూ జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన, ఉపకార వేతనాలు (కేంద్ర ప్రభుత్వ), తదితర అన్ని కార్యక్ర మాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జగనన్న వసతిదీవెన కింద 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను 6,981 మందికి రూ.6.8 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని మసీదులను రీసర్వే ద్వారా స్వమిత్వ (గ్రామకంఠం) సర్వేలో భాగంగా సర్వే చేయించాలని మైనారిటీ నాయకులు కోరగా ఈ రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామకంఠంలో అన్నింటిని సర్వే చేసి హద్దులు నిర్ణయి ంచడం జరుగుతుందని తెలిపారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటిస్తూ మెరిట్ ప్రాతిపదికన అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాన్ని గతంలో చేపట్టడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లా ప్రధాన ప్రభుత్వాసుపత్రిలో అంబు లెన్స్ డ్రైవర్లు అధిక ధరల ను డిమాండ్ చేస్తూ, ఆ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను ఇబ్బంది పెడుతున్నారని డిఆర్ఓ దృష్టికి తీసుకు రాగా, ఈ అంశంపై పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ వారు అంబులెన్స్ డ్రైవర్లతో సమన్వయ సమా వేశం నిర్వహించి పేషంట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని డిపిఎంకు సూచించారు. ఈ సమావేశంలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి వెంకట్రావు, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పద్మజ, డిపిఎమ్ఓ శ్రీనివాసరావు, కార్మిక శాఖ,బిసివెల్ఫేర్,ఇతరసంబంధితఅధికారులు, మైనారిటీ నాయకులు యూసఫ్, అఫ్జల్ ఖాన్, జాన్, పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభివృద్దే దేశాభివృద్ధి : నరసింహ

విశాలాంధ్ర - చిత్తూరు: బడుగు బలహీన వర్గాల అభివృద్దే దేశా అభివృద్దని జాతీయ అభివృద్ధి సంక్షేమ బోర్డు కమిటీ మెంబర్ తురక నరసింహ పేర్కొ న్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం డి ఆర్ ఓ సమావేశం హాల్ నందు డి ఆర్ ఓ, యన్.రాజశేఖర్, వివిధ సంక్షేమ శాఖల అధికారులతో కలసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాలకు అమలు పరిచే సంక్షేమ పథకాల పై సమీక్షా నిర్వహించారు. జిల్లాలో బడుగు బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వం అములు పరిచే సంక్షేమ పథకాలు వారికి అందుతున్నాయి లేదని పరిశీలించడం, అధికారులతో సమావేశాలు నిర్వహించే సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలుఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డిఆర్ఓ యన్.రాజశేఖర్ మాట్లాడుతూ జాతీయ అభివృద్ధి సంక్షేమ కమిటీమెంబర్‌సూచించినసలహాలనుసంబంధితఅధికారులుఅమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీవో రేణుక, జిల్లా విద్యాశాఖ అధికారి విజేంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఏ.మూర్తి, ఎస్సీ, బీసీ, స్త్రీ శిశు సంక్షేమ మరియు సాధికారత, భూగర్భగనులు శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

విశాలాంధ్ర - పలమనేరు : గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుబాలవిచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పలమనేరు గ్రంధాలయానికి 1800 పుస్తకాలను పంపిణీ చేశామని త్వరలో జిల్లా వ్యాప్తంగా డిజిటల్ గ్రంథాలయాలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. విద్యార్థులకు వివిధ అంశాలపై జరిగినటువంటి పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది. అనంతరం గ్రంథాలయ అధికారి హేమకుమార్ మాట్లాడుతూ... అతి తక్కువ రుసుముతో విద్యార్థులు సభ్యత్వాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది విద్యార్థులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపురం సీతారామయ్య, మొహిద్దిన్, కృష్ణమూర్తి, నందగోపాల, వేణుగోపాల్ శెట్టి పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదు మంది అరెస్ట్: డీఎస్పీ

విశాలాంధ్ర - పలమనేరు : గంజాయి విక్రయిస్తున్న ఐదు మందిని పట్టుకొని అరెస్టు చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది డీఎస్పీ సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకుఅర్బన్ సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. బ య్యప్ప గారి పల్లె పంచాయతీ కాల్వపల్లి గ్రామానికి చెందిన రాజేంద్ర వయసు(67) ముయిన్ భాషవయసు(32) అమర్నాథరెడ్డి వయసు (33) మరవ ఇండ్లు అబ్బాస్ వయసు (38) గుడియాత్తం రోడ్డు అహ్మద్ వయసు (38) గుడియాత్తం వీరు ఇద్దరూ మొయిన్ భాష పరిచయమై గంజాయి గురించి చెప్పి 30వేలు బాడుగ మాట్లాడుకుని రాజమండ్రి సమీపంలోని కడవ లంక నుండి లోడ్ ఉందని చెప్పి వాహనం ద్వారా బైరెడ్డిపల్లి వీకోట తదితర ప్రాంతాలలో ఒక కేజీ10వేలు ఎక్కువ రేటుకు అమ్ముతారు పై తెలిపిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.వారు ఉపయోగించే ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సై నాగరాజు, ఎస్సై సుబ్బారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిందు తుంపర్ల సేద్య పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర - పలమనేరు :రూరల్ మండలంలోని కూర్మాయి గ్రామంలో ఆర్ బి కే ద్వారా జైన్ కంపెనీ బిందు తుంపర్ల సేద్య పరికరాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ బి కే ప్రతినిధిస్పందన మాట్లాడుతూ... డ్రిప్ పరికరాలు కావలసిన రైతులు ఆర్ బి కే సెంటర్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఐదు ఎకరాల లోపు వారికి 90% శాతం రాయితీ ఐదు ఎకరాల పైన వారికి 70% రాయితీతో డ్రిప్ పరికరాలు ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జైన్ కంపెనీ ప్రతినిధులు మురళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి కట్టుకో బ్రతుకు బాట పట్టుకో

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం పొలకల గ్రామ పంచాయతీలో గల పొలకల గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ మరియు వాక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు మరియు జడ్పీహెచ్ స్కూల్ పిల్లలకు మరుగుదొడ్ల వాడకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా మరుగుదొడ్లు వాడకపోవడం వలన అనగా బహిరంగ మల విసర్జన వలన కలిగే నష్టాల గురించి కూడా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , ఈవో కుసుమ కుమారి, పంచాయతీ సెక్రటరీ శరణ్ తేజ, పొలకల హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శాంతా కుమారి, వైఎస్ఆర్సిపి నాయకులు టేరి న్ కుమార్ రెడ్డి,మహిళ పోలీసులు శ్వేత, వాణి, వాలంటీర్లు, ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

రాస్ ఆధ్వర్యంలో బ్యూటిషియన్ కోర్స్ ప్రారంభం

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం జన్ శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘాల కార్యాలయంలో ఉచిత బ్యూటిషియన్ కోర్స్ ప్రారంభించారు. 20 మంది మహిళలకు ప్రతిరోజు మూడు గంటల పాటు బ్యూటీషియన్ సంబంధించిన అంశాలను నేర్పిస్తున్నామని జె ఎస్ ఎస్ అధికారి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహ శుభకార్యాలకు వినూతనమైన రీతిలో అలంకరణ పద్ధతులు, సౌందర్యానికి సంబంధించినటువంటి చిట్కాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ రాస్ పొదుపు సంఘాల సభ్యులకు ఆర్థిక రుణాలతో పాటు, ఆరోగ్య కార్యక్రమాలు పిల్లలకు, మహి ళలకు ఆరోగ్య చిట్కాలు, చేతి వృత్తుల వంటివి రాస్ సంస్థ ద్వారా అందిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు సిపి అన్బలగన్, ధనలక్ష్మి, చంద్రకళ, బాలమ్మ నాగమణి,నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా సేవను గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి: ఎంపీపీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : స్వచ్ఛతా సేవలో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం కార్వేటినగరం పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా వ్యర్థలను వీధుల్లో వేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందించి పంచాయతీకి సహకరించాలన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త వేయడం వలన మురుగునీరు నిల్వచేరి రోగలు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వలంటీర్లు ప్రజలకు ప్రజలకు అవగాహన కల్పించాలనిఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

'డాక్టర్ కిషోర్స్ రత్నం' విద్యార్థుల దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాల విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పిల్లల దినోత్సవం పురస్కరించుకుని తొండమాన్ పురంలో గల రాస్ వృద్ధుల సంక్షేమ కేంద్రానికి అవసరమైన నిత్యావసర సరుకులు అందించారు. విద్యార్థులు చందాలు వేసుకుని ఈ సరుకులు కొనుగోలు చేసి వారి పంపిణీ చేశారు. పిల్లల దినోత్సవం సందర్భంగా ఏదో సామాజిక సేవ చేయా లనే ఆశయంతో తమ విద్యార్థులు వృద్ధులకు నిత్యావసర సరుకులు అందించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ అచ్చారి, ఉపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు.

కైలాస కోనని సందర్శించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: నారాయణవనం మండల అరణ్యకండ్రిగ గ్రామ పంచాయతీకి చెందిన కామాక్షమ్మ సమేత శ్రీ కైలాసకోన నాద శనివారం మధ్యాహ్నం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ నెంబర్ వారి ఆధ్వర్యంలో కామాక్షమ్మ సమితి కైలా సకోన సుప్రీంకోర్టు జడ్జి శ్రీ అజయ్ రతోగి ఆయన సతీమణి వారి కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించడంతో కామాక్షమ్మ సమితి కైలాసకోన స్వామివారికి పాలభిషేకం నిర్వహించి స్వామి వారు తీర్థం ప్రసాదాలు అందించారు అనంతరం వారితో పుత్తూరు కోర్టు జడ్జీలు ముగ్గురు పాల్గొన్నారు కైలాసకోన ఆలయ చైర్మన్ సుబ్రహ్మణ్యం యాదవ్ ముఖ్య అతిధులకు మర్యాదపూర్వకంగా శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది చైర్మన్ విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ కార్యక్రమంలో చిత్తూర్ రూరల్ సీఐ సురేష్ కుమార్ పోలీస్ శాఖ సిబ్బంది ఆలయ కమిటీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు

సర్టిఫికెట్ మంజూరులో అన్నూరు సచివాలయంలో అవకతవకలు : సిపిఐ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగర్ మండలం అన్నూరు పంచాయతీలోని అన్నూరు గ్రామ సచివాలయంలో డెత్ సర్టిఫికెట్లు మంజూరు విషయంలో సంబంధిత అధికారులు అవకతవకులకు పాల్పడుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, జీడి నెల్లూరు నియోజకవర్గ కార్యదర్శి పి మార్కం డేయ, ఏఐటియుసి నాయకురాలు జయకుమారి శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. హన్నూరు పంచాయతీకి సంబంధించిన కృష్ణ సముద్రం గ్రామంలో నివసించు నిర్మల 28 సంవత్సరాల క్రితం యేసును వివాహము చేసుకొని 27 సంవత్సరాల అయిందని 24 సంవత్సరాలు వయసుగల ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. నిర్మల యేసు కుటుంబానికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఓటర్ ఐడి కార్డు ఒరిజినల్ రికార్డులు ఉన్నప్పటికీ నిర్మల భర్త మరణిస్తే రికార్డును పరిశీలించి డెత్ సర్టిఫికెట్ ఇవ్వకపోగా గ్రామ సచివాలయంలో అధికారులు అవకతవకులకు అనుమానాన్ని వ్యక్తం చేశారు. సర్టిఫికెట్లు మంజూరు చేయకపోతే మండల తాసిల్దార్ సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని సర్టిఫికెట్ పరిశీలించి వాస్తవాలు తెలుసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లు ఎవరికి ఉన్నదో వాటిని పరిశీలించి మంజూరు చేయాలన్నారు. నిర్మలకు న్యాయం చేయాలని అవకతవకులకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎస్వీయూ ప్రగతిపై రాష్ట్ర ఉన్నత విద్యామండలి ముఖ్యకార్యదర్శి సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ముఖ్యకార్యదర్శి జె. శ్యామలరావు శనివారం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విశ్వవిద్యాలయం ప్రగతిపై అధికా రులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్వీయూలోని వివిధ విభాగా లను కూడా పరిశీలించారు. ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి విశ్వవిద్యాలయం బోధన, పరిశోధనా రంగాల్లో సాధించిన ప్రగతిని కూలంకషంగా వివరించారు. ఎస్వీయూ గ్రీన్ ఛాంపియన్ అవార్డు పొందడం, నాలుగు విభాగా ల్లో ఐఎస్ఓ గుర్తింపు సాధించడం, క్యూఎస్ ర్యాంకింగులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం వంటి అంశాల గురి ంచి ముఖ్యంగా ఆయనతో చర్చించారు. ఎస్వీయూ రెక్టార్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వహణ, ఇన్నోవేషన్ ప్రణాళికపై శ్యామలరావుకు వివరాలు అందించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఓ మహమ్మద్ హుస్సేన్ ఎస్వీయూలో జరుగుతున్న అభివృద్ధిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్వీయూ నుంచి ప్రతి సంవత్సరం ఉపాధి అవకాశాలు పొందిన విద్యార్థుల సమాచారాన్ని అందించారు. అనంతరం ఉన్నత విద్యామండలి ముఖ్యకార్యదర్శి శ్యామలరావు ఎస్వీయూలోని సీమెన్స్ ల్యాబ్, న్యాక్ కార్యాలయం, ఐఏఎస్ఇ, ఓఆర్ఐ తదితర విభాగాలను సందర్శించి విశ్వ విద్యాలయం దశ - దిశ పై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య హనుమంతరావు, ఆచార్య పరమగీతం, ఆచార్య మాధవి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎం. శ్రీనివాసులు రెడ్డి, ఆచార్య ఆర్వీఎస్ సత్యనారాయణ, ఆచార్య పద్మనాభం, ఆచార్య జానకిరామయ్య, డీన్లు ఆచార్య అప్పారావు, ఆచార్య వై.సి. రత్నాకరం, ఆచార్య ఎస్. కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ అభివృద్ధికి ఏకో టూరిజం పూర్తి సహకారం

- టూరిజంశాఖ ఎండీ కన్నబాబు స్పష్టం

విశాలాంధ్ర- చౌడేపల్లె : చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లె మండలం,దిగువపల్లి పంచాయతీలో వెలసిన ప్రసిద్ధిగాంచిన శక్తిక్షేత్రమైన శ్రీబోయకొండ గంగమ్మ ఆలయం అభివృద్ధికి ఏకో టూరిజం శాఖ పూర్తి సహకారం ఇవ్వనట్లు ఎండి కన్నబాబు పేర్కొన్నారు.రాష్ట్ర విద్యుత్ మరియు అటవీ శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు భారత పార్లమెంటరీ ప్యానల్ స్పీకర్ యువ నాయకులు పీవీ మిథున్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆయన తమ సహచర అధికారులతో కలిసి బోయకొండ ఆలయాన్ని సందర్శించారు.అమ్మవారి దర్శనానంతరం టూరిజం శాఖ ద్వారా చేపట్టబోయే అభివృద్ధి పనులను వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి,పాలక మండలి అధ్యక్షులు మిద్దింటి శంకర్ నారాయణ,ఈవో చంద్రమౌళి,మంత్రి వ్యక్తిగత సహాయకులు తుకారంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కొండ క్రింది భాగంలో గల కేశవరెడ్డి కుంట,నడిమి చెరువులను అనుసంధానం చేసి భక్తులకు కనువిందు చేసే విధంగా బోటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.కొండ క్రింద నుంచి కోనేటి వద్దకు రోప్ వే నిర్మాణం చేస్తామన్నారు.ఆధునిక వసతులతో వసతి గృహాల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం శాఖ ఈడీ మల్లిరెడ్డి,డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, డీవీఎం గిరిధర్ రెడ్డి,ఈఈ సుబ్రహ్మణ్యం,ఈశ్వరయ్య డీటీవో నాగభూషణం,డీఎమ్ పుష్పరాజు, రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ పాలకమండలి సభ్యులు వెంకటరమణారెడ్డి,పూర్ణిమ రాయల్, మోహన్ శ్రావణి భానుప్రకాష్, ఈశ్వరమ్మ జెడ్పిటీసీ దామోదర రాజు,సింగిల్ విండో అధ్యక్షుడు రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరమణారెడ్డి తహసిల్దార్ మాధవ రాజు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞానం పెంచుతుంది: ఎంపీపీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రతి విద్యార్థులతో పాటు గ్రామ పెద్దలు గ్రంథాలయాలకు వచ్చి వివిధ రకాలైన పుస్తకాలను చదవడంతో నాలెడ్జ్ పెంచుకోవచ్చని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం గ్రంథాలయ వారోత్సవ ముగింపు కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, పాటలపాటులతో విజయం సాధించిన విద్యార్థులకు మెమోంటో లను అందించారు. అనంతరం పాఠశాలలో చదువుతోపాటు 1గంట పాటు గ్రంథాలయంలో వివిధ రకలైన పుస్తకాలను చదవడం జీవితానికి ఉపయోగకారంగా ఉంటుంద న్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా " విజయులు రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో ఎంతో కాంపిటీషన్ ఉందని ఎంత బాగా నాలెడ్జ్ ఉంటే అంత మంచిదన్నారు. తాము చదువుకొని సమయంలో గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు ఉండేవి కావని, దానికి తోడు విద్యుత్ సౌకర్యం కూడా అంతంత మాత్రమే ఉండేదని ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఎంపీడీవో మోహన్ మురళి తెలిపారు. గ్రంథాలు అధికారి శంకర్ బాబు అందరి అధికారులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయ వర్మ, ఎంఈఓ విజయ్ కుమార్, జనార్ధన్, రమ్య, రాఘవేంద్ర రాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

సోమ, మంగళ వారాల్లో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర - వి.కోట: మండలంలో ఈనెల 21,22 తేదీ ల్లో సోమ, మంగళవారం రెండు రోజుల పాటు స్థానిక ఎమ్మెల్యే ఎన్. పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలతో చేపడుతున్న గడప గడప కు కార్యక్రమంలో భాగంగా బోయచిన్నాగనపల్లి పంచాయతీ లో గడప గడప కు మీ ఎమ్మెల్యే కార్యక్రమం చేపట్టనున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా అందిస్తున్న సంక్షేమ పథకాలు, అలాగే అభివృద్ధి పనుల పై ప్రజల నుండి స్పందన కోరనున్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని తీరు పట్ల ప్రజల మనోభావాలను ప్రత్యక్షంగా తెలుసుకోనున్నారు.

విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

పాలసముద్రం - విశాలాంధ్ర: మండలంలోని గంగమాంపురం గ్రామంలో సెల్వి అనే మహిళా రైతుకు చెందిన పాడి ఆవు శనివారం నాడు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఉదయాన్నే మేత కోసం ఆవులను పొలంలోకి తీసుకెళ్లారు అక్కడ విద్యుత్ తీగలు పడి ఉండడం గమనించని ఆ రైతు ఆవును అటుగా తీసుకెళ్లడంతో ప్రమాదవశాత్తు విద్యు త్ తీగలు తగిలి పాడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది దీంతో ఆదాయాన్నిచ్చే ఆవు చనిపోవడంతో ఆ మహిళ రైతు బోరున విలపించారు.

••• బిజెపిని ఎదుర్కొనేందుకు ఏ పార్టీ కలిసొచ్చినా •••

పొత్తు పెట్టుకుంటాం

మూడు రాజధానులు మూడు నాలుకల ధోరణి వంటిది : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

విశాలాంధ్ర - రేణిగుంట : బిజెపిని ఎదుర్కొనేందుకు ఏ రాజకీయ పార్టీ కలిసొచ్చిన వారితో పొత్తు పెట్టుకుంటామని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. రేణిగుంట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ పొత్తులపై సీపీఐ ఎత్తుగడ ఏంటని పాత్రికేయులు అడగగా, అందుకు ఆయన స్పందిస్తూ రాజకీయ సమీకరణాలు బాగుంటే కచ్చితంగా పొత్తు పెట్టుకుంటామని, దేశంలోనూ, రాష్ట్రంలోనూ రాజకీయాల్లో నిలకడ లేని తనం ఉన్నదని అన్నారు. భారత జనతా పార్టీకి వ్యతిరేకంగా ఏ రాజకీయ పార్టీ కలిసి వచ్చిన కలుపుకొని పోయి పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేస్తా మని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు అతను ప్రధానమంత్రిగా రాలేదని ఒక రాజకీయ నాయకుడు గానే వచ్చాడని, రాజకీయ దురుద్దేశంతోనే వచ్చాడని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో బిజెపి కూటమి బలపరచేందుకుగాను, వైసిపి ప్రభుత్వం వ్యతిరేక ఓటును చీలనివ్వకుండా చూసేందుకు అతను పావులు కదిపాడని తెలిపారు. పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలలు ఇవ్వకుండా చూస్తారని చెప్పాడని కానీ అది నెరవేరకుండా వేసి వ్యతిరేక ఓటు చేయకుండా పవన్ కళ్యాణ్ బిజెపి మభ్యపెడుతూ ఉందని పవన్ కళ్యాణ్ పావుగా వాడుకొని వారు గద్దెనెక్కందుకు బిజెపి, వైసిపి పావులు కదుపుతున్నాయని అన్నారు. ఈ విషయంలో పవన్ కళ్యాణ్ బాగోవ ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో మూడు రాజధానులు విషయంపై సిపిఐ నినాదం ఏంటని పాత్రికేయులి అడుగుగా అందుకు ఆయన స్పందిస్తూ మూడు రాజధానులు మూడు నాలుకల ధోరణి వంటిదని, ఒకే రాష్ట్రం ఒకే రాజధాని మా నినాదం అన్నారు. మూడు రాజధానులు అనేది ముద్రష్టపు కోరిక అని అది మూనాల్ల ముచ్చట అని తెలిపారు. అమరావతిని రాజధానిగా అన్ని రాజకీయ పార్టీలో ఒప్పుకున్నాయని ఆనాడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా అమరావతికి మద్దతు ఇచ్చాడనితెలిపారు. కనుకసిపిఐఎప్పటికీ ఒకేరాష్ట్రంఒకే రాజధాని నినాదానికి కట్టుబడి ఉందని అన్నారు.

సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకు ఘనస్వాగతం: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఎయిర్ ఇండి యా విమానంలో శనివారం మధ్యాహ్నం ఇక్కడకు చేరుకున్నారు. ఆయనకు సిపిఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు సభ్యులు హరినాథ్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పెంచలయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, సిపిఐ మహిళా నాయకురాలు జయలక్ష్మి, ఏఐటిసి మండల కార్యదర్శి మోహన్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ఊరేగింపుగా తిరుపతికి బయలుదేరి వెళ్ళారు.

కుల గనన తోనే సామాజిక న్యాయం

జనాభా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలి - ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రం

విశాలాంధ్ర - తిరుపతి: ప్రముఖ సామాజి కవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం జనాభా గణన సెన్సెస్‌లో బీసీల అంశాన్ని చేర్చాలని దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమం లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి కార్యక్రమం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూసలరవి అధ్యక్ష తన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ పరికి పండ్ల అశోక్ మాట్లాడుతూ బీసీల లెక్క తేలితేనే రాజ్యాంగపరంగా మాకు రావాల్సిన హక్కు సంక్రమించ బడుతుందని, అందుకే ఒక సామాజిక బాధ్యతగా, ఉద్యమ రూపంలో ప్రధాన మంత్రి దివ్య సన్నిధికి మన సవినయ విన్నపం-దేశవ్యాప్త కోటి ఉత్తరాల ఉద్యమమని, రాజ్యాంగం ప్రకారం మేము ఎంతో మాకు అంత అనే నినాదాన్ని బలంగా వినిపిస్తూ మా ఆకాంక్షను తెలియజే స్తున్నామని, సమాజంలో అన్ని వర్గాలు లెక్కలు తీస్తారు. అడవిలో జరిగే పులులని అడుగులను బట్టి లెక్కలు ఇస్తారు. రోడ్డున పెరిగే చెట్లను లెక్కిస్తారు. రోడ్డుపై తిరుగుతున్న పశువులకు కూడా వాటి సంఖ్యా నెంబర్లను ఇస్తారు మరి బీసీలు అంటే రాజకీయ పార్టీలకు అంత భయమా!చులకనా!నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. సెన్సెస్‌లో బీసీల కుల గనన అంశంపై సంఘటితంగా పోరాడుదాం, మన హక్కులను సాధించుకుం దాం,రండి కదలిరండి,అని పిలుపునిచ్చారు.బిసికులగననకై కోటిఉత్తరాల ఉద్యమ రూపకర్త -డాక్టర్ పరికిపండ్ల అశోక్. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా జడ్జి పెనమూరు గుర్రప్ప, అడ్వకేట్స్ ఎల్లప్ప, మాసు మయ్య, సంచార జాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు, కుల్లాయప్ప, అశోక్, రేణుశ్రీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ అనువర్తనాలు

- ఆర్‌అండ్‌డి డీన్ ఆచార్య విజయ భాస్కర రావు

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: ఆధునిక యుగంలో కృత్రిమ మేధ అనువర్తనాలు అన్ని రంగాల్లో వేగంగా విస్తరిస్తున్నాయని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ ఆచార్య ఎస్. విజయభాస్కరరావు పేర్కొన్నారు. ఎస్వీయూ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో "రీసెం ట్ అడ్వాన్సెస్ఇన్ డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్" అనే అంశంపై రెండు రోజుల సదస్సు శనివారం ప్రారంభ మైంది. ఈసదస్సును ప్రారంభించిన ఆచార్య విజయ భాస్కర రావు కృత్రిమ మేధ ఆవ శ్యక కూలంకషంగా వివరించారు. డేటా సైన్స్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. యువ పరిశో ధకులు ఈ రంగంలో నూతన పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతేక అతిథిగా హాజరైన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు ఆచార్య వల్లీకు మారి మాట్లాడుతూ డేటా సైన్స్ రంగంలో అనేక మార్పు లు వస్తున్నాయన్నారు. మిషన్ లెర్నింగ్, కృత్తమ మేధ, డేటా సైన్స్ రంగాలు పురోగతిలో ఉన్నా యని చెప్పా రు. ఈ కార్యక్ర మం లో సదస్సుకన్వీనర్‌డాక్టర్ ఇ.కేశవులు రెడ్డి, ఆచార్య ఎస్. రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం బత్తెయ్యనాయుడు ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వ హించారు. ఇందులో భాగంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత అభివృద్ధికి, పేదల అభ్యున్నతికి ఇందిరాగాంధీ చేసిన సేవలను వారు స్మరిం చుకు న్నారు. దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎస్ కే జానీ భాషా, బి.విజయశేఖర్,ఎం.వెంకటముని,వీరరాఘవరెడ్డి,ఇర్లగోపి,శెట్టిపల్లిశివయ్య,ఎస్. నాగూరయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ విద్యతోనే సాధ్యం: ఎంఈవో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి రూరల్: బాలల హక్కుల పరిరక్షణ విద్యతోనే సాధ్యమని శ్రీకాళహస్తి మండల విద్యాశాఖాధికారిణి భువనేశ్వరి చెప్పారు. శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు ఉన్నత పాఠశాలలో శనివారం బెంగళూరుకు చెందిన క్రై, తిరుపతి ప్రగతి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల వలన కలుగు నష్టాలు, బాల కార్మిక వ్యవస్థ తదితర అంశాలపై డ్రాయింగ్, వ్యాసరచన, పెయింటింగ్ నందు స్నేహ పూర్వక పోటీ కార్యక్రమాలు నిర్వహించారు.జరిగినది. విద్యార్థులు వేసిన చార్ట్స్ పాఠశాలలో ప్రదర్శించారు. ఈ చిత్రాలను ఎంఈవో భువనేశ్వరి సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల హక్కులకు భంగం వాటిల్లినట్లు తెలిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణ పురోభివృద్ధి విద్యతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి, పాఠశాల ఉపా ధ్యాయ బృందం, ప్రగతి శ్రీకాళహస్తి మండల కోఆర్డినేటర్ రామచంద్ర, ఆర్గనైజర్ శివారెడ్డి, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి బెంగ ళూరుకు చెందిన సత్యనారాయణమూర్తి అనే భక్తుడు శనివారం రూ.50వేలు విరాళంగా ఇచ్చారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేధశారు.

ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రావణ్,తనూజ్

విశాలాంధ్ర - గూడూరు : ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ గూడూరు తాలుకా యూనిట్ నూతన కార్యవర్గం కోసం ఆ అసోసియేషన్ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు ఋూం. పెంచలరావు, వెంకటస్వామి నాయుడుల ఆదేశాల ఏరకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్ గా గొలగమూడి రమేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. చెంచయ్య సహాయకులుగా వ్యవహరించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ ఎన్జీఓస్ అసోసియేషన్ గూడూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్వీ. శ్రావణ్ కుమార్, ఓ. తరుణ్ కుమార్ లను ఎన్నుకున్నారు. అలాగే అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎస్. నాగార్జున్ కుమార్, ఉపాధ్యక్షులుగా సీహెచ్. రవి కుమార్, కే. శంకర్ రాజు, ఏ. కల్యాణ్ సాయి, మహిళా సంయుక్త కార్యదర్శిగా ఆర్. సుజనమ్మ, సంయుక్త కార్యదర్శిగా యు. నాగరాజు, ఋూస్. వేణుగోపాల్, పీ. సాయికృష్ణ, కోశాధికారిగా పీ. అశోక్ మరికొంత మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జీవీ. శివకుమార్ పుష్పగుచ్ఛాలు అందించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలుతెలిపారు.ఎన్నికల అధికారి గొలగమూడి రమేష్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

గుమ్మడిగుంటలో వైద్య శిబిరం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రౌతుసూరమాల సచివాలయం పరిధిలోని గుమ్మడి గుంటలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. గుమ్మడ గుంట గిరిజనకాలనీలో కొంతమందికి విరే చనాలు అవుతుండటంతో తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇక్కడ వైద్య సేవలు అందించారు. కలుషిత ఆహారంతో వీరికి విరేచనాలు అయినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ పద్మజ, హెల్త్ సూపర్ వైజర్ కామరాజు, సూపర్ వైజరు భారతి, ఏఎన్ఎంలు నాగరాజమ్మ, బుజ్జమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన మందిరాలు : రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: గ్రంథాలయాలు విజ్ఞాన మందిరాలతో సమానమని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్వీయూ ప్రధాన గ్రంథాలయంలో 55 వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రధాన గ్రంథాలయ అధికారి ఆచార్య కొంగర సురేంద్రబాబు ఆధ్వర్యంలో "చేంజింగ్ రోల్ ఆఫ్ టీచర్స్ అండ్ లైబ్రేరియన్స్ ఇన్ హయ్యర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ ఐసిటీ ఎరా" అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగు ణంగా అధ్యాపకులు, విద్యార్థులు, గ్రంథాలయాలు మార్పు చెందాలని, తద్వారా విద్యలోనూ, పరిశోధ నలోనూ మంచి ఫలితాలను సాధించగలగుతామన్నారు. విద్యార్థులు అంతర్జాలంలో లభించే సమాచారం తోపాటు ముద్రిత పుస్తకాలను చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. పద్మనాభం, ఆచార్య వి.పుల్లారెడ్డి,ఆచార్య ఎం.ఆర్.చంద్రన్, ఆచార్య సి. అరుణ్ ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యజీవితంలో పుస్తకాలను చదవడం ఒక భాగంకావాలి: జడ్పిటిసి

విశాలాంధ్ర- సత్యవేడు: గ్రంథాలయ పుస్తకాలను చదవడం ప్రతి ఒక్కరికి నిత్యజీవితంలో ఒక భాగం కావాలని తిరుపతి జిల్లా సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగరాలన్నారు.సత్యవేడు గ్రంథాలయంలో ప్రస్తుతం 18 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు.ముఖ్యంగా చదువుకుంటున్న విద్యార్థులతో పాటు,పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారు సైతం గ్రంధాలయ పుస్తకాలను చదువుకుంటే ఎంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చును అన్నారు. తదనంతరం గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకొని గ్రంథాలయ ప్రాముఖ్య తపై జరిగిన వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో గెలుపొందిన పలువురు విద్యార్థులకు స్థానిక గ్రంథాలయ అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని,మెమొంటోలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయకుమారి, ఎంపీటీసీ షీలా,పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్,ముత్యాల దాసు ఎయిడెడ్ పాఠశాల హెచ్ఎం శివయ్య, ఉపాధ్యాయులు కుమార్, సుజాత,కరాటే కోచ్ భాస్కర్ పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు నమోదు పక్రియపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: ఓటు నమోదు ప్రక్రియపై రెండు రోజుల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం ప్రారంభమైనట్టు స్థానిక రెవెన్యూ ఎలక్షన్ డిటి రవిచంద్రబాబు చెప్పారు.ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నవంబర్ 19, 20శని,ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బిఎల్వోలు ఓటునమోదు,మార్పులు చేర్పులపై దరఖాస్తులను స్వీకరిస్తారు.ఈ నేపథ్యంలో శనివారం సత్య వేడు పంచాయతీ కార్యాలయంలో ఎలక్షన్ డిటి రవి చంద్రబాబు ఆధ్వర్యంలో వీఆర్వో ఇళయరాజా సచివాలయ సిబ్బంది పలువురు ఓటు నమోదుకు సంబంధించి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఓటు హక్కు కోసం 18 సంవత్సరాలు వయసు నిండిన అర్హులైన యువత యువకులు ఫామ్6,7 తొలగింపు,8 పేర్లు,చిరునామా మార్పు,8 ఏ రాష్ట్రంలో ఒక చోట నుంచి మరో చోటికి ఓటు హక్కును బదిలీ చేసుకోవడం వంటివి దరఖాస్తులను పూరించి కలర్ ఫోటోతో పాటు, ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని ఈ సందర్భంగా ఎలక్షన్ డిటి రవిచంద్రబాబు వివరించారు.ఓటునమోదుపైచేపట్టిన ప్రత్యేక డ్రైవ్ కార్యక్ర మాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఏపిఎం జ్యోతిని అరెస్ట్ చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర- వరదయ్యపాలెం: ఇందిరాక్రాంతిపథకంవెలుగు) ఏపీఎంగా పనిచేస్తున్న జ్యోతి సంఘమిత్రాలు దేవి యువ రాజు ఆఫీసులో స్వీపర్గా పని చేస్తూ వివోగా ఉన్న తులసమ్మ సీసీగా ఉన్న పుల్లయ్య వివో లీడర్ గా ఉన్న ఇంద్రజ తమ ప్రమేయం లేకుండా మాపేర్లతో బినామీ డ్వాక్రా రుణాలు తీసుకున్నారని వీరిపై వెంటనే క్రిమినల్ కేసు పెట్టి అరెస్ట్ చేయాలని ధర్నా సందర్భంగా సిపిఐ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి ఆంభాకం చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిన్ని రాజు మాట్లాడుతూ వరదయ్యపాలెం మండ లంలోని అంబురు కలత్తూరు సిఎల్ఎం పల్లి లక్ష్మీపురం ఇందిరానగర్ రాచర్ల వికేఆర్ఐ కాలనీ నాగనం దపురం తొన్నంబటు పంచాయతీలలోని సుమారు 20 గ్రూపులు సభ్యుల ఆధార కార్డులపై సంబంధంలేని ఫోటోలను అతికించి సంబంధం లేని వ్యక్తులను బ్యాంకు వరకు చూపించి సుమారు మూడు కోట్ల రూపాయలు అవినీతికి పాల్ప డ్డారని సత్తివేడు తడ మండలం అక్కంపేటలోఉన్నవారిని కూడ బ్యాంకుల దగ్గర తీసుకొని వచ్చి అక్రమా లకు పాల్పడ్డారని వీరిపై కేసులు పెట్టి వీరి దగ్గర నుంచి సొమ్మును రికవరీ చేయకుండా ఉన్నతాధికారులు నిమ్మకనీరు ఎత్తినట్లు జాపం చేస్తున్నారని 200కుటుంబాలలో అశాంతి నెలకొని తీవ్రఇబ్బందులకు గురవుతా ఉంటే జిల్లా ఉన్నతాధికారులను దుయ్యబట్టారు ఏ సంస్థలో అక్రమాలు జరిగాయో అదే సంస్థలోని అదే స్థాయి వ్యక్తులతో గ్రామాల్లో ఎంక్వైరీ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయా అని చిన్ని రాజ ఎద్దేవ చేశారు జిల్లా ప్రాజెక్టు అధికారి పైవారిని సస్పెండ్ చేశామని చేతులు దులుపును కూర్చుంటే సమస్య పరిష్కారానికి వారిపై కేసులు నమోదు చేయించి అరెస్టు చేయించి కాల్ చేసిన డబ్బులు రికవరీ చేయకుండా ఈ సమస్యల ఇరుక్కుపోయిన డ్వాక్రాగ్రూప్ సభ్యులకు విజ్ఞప్తి చేయకుండాజాబ్‌పెయిన్‌చేయడం మంచిది కాదని ఈ ఆందోళన కార్యక్రమాల జిల్లా కలెక్టర్ వరకు తీసుకుపోతామని ఆయన హెచ్చరించారు శ్రీనిధి లోన్లు కూడా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు అండతో బినామీ పేర్లతో ఓ లక్షలాది రూపాయలు స్వాహా చేసినట్టు మండ లంలో చర్చిని అంశంగా ఉందని ఆయన గుర్తు చేశారు ఈ వివాదంలో ఇరుక్కుపోయిన వారు ఎక్కువమంది గిరిజనులుదళితులేఉన్నారనిసమస్యనుయుద్ధప్రాతిపదిపై పరిష్కారం చేయకుంటే అనేకమంది కాపురాలు కూలుతాయని ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉందని జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్లు డ్రామా పీడీ లీడ్ బ్యాంకు మేనేజర్లతో సత్తి వేడు ఎమ్మెల్యే గారు చొరవ తీసుకుని తీసుకుని సమస్యను పరిష్కారం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోఆగ్రామ సంఘాల లీడర్లు బుజ్జమ్మ లక్ష్మమ్మ రత్నమ్మ స్వాతి రేవతి అఖిల భారత యువజనసమైక్యనాయకులునాగార్జునమురళిసిపిఐమండలకార్యదర్శి తరుణ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం : జిల్లా బిసిసెల్ అధ్యక్షులు



విశాలాంధ్ర- పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణం మున్సిపాలిటీ, పరిధిలో మొదటి వార్డు, 39 వ బూత్,పా తపల్లూరు ఓటు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం పాల్గొని బి.ఎల్.ఓకు కొత్త ఓటు నమోదు అప్లికేషన్ సమర్పించిన జిల్లా బిసిసెల్ అధ్యక్షులు షణ్ముగరెడ్డి ఈ సందర్భంగా బిసి సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని ఓటు హక్కుకు యువత దూరమైతే ప్రజాస్వామ్యానికి సరైన న్యాయం జరగదని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కల్పించాలన్న లక్ష్యంతో ఈ నెల 19,20 మరియు డిసెంబర్ 3,4 తేదీ నుంచి ఓటర్ల నమోదు ప్రక్రియ కు ఈ మేరకు భారత ఎన్నికల కమిషన్ ఓటు నమోదులో మార్పులు, చేర్పులతో పాట సవరణలకు అవకాశం కల్పస్తూ అలాగే కొత్త ఓటర్ల నమోదుకు వీలు కల్పిస్తూ ఓటర్ల జాబితా స్పెషల్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 2022 జనవరి 1 వతేదీ నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని షణ్ముగ రెడ్డి తెలియజేసారు ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సెల్ పార్టీ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి,పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు సంతోష్, వార్డు తెలుగు రైతు అధ్యక్షులు మురుగేష్ రెడ్డి,వార్డు తెలుగు యువత అధ్యక్షులు మదన్ వార్డు టీడీపీ కార్యదర్శులు కుప్పారెడ్డి,నారాయణ, రాజా వార్డు టీడీపీ అధికార ప్రతినిదులు అయ్యప్ప, కుమార్, కైలాసం గోవింద స్వామి, తెలుగు మహిళా కార్యదర్శి శాంతి మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

సీపీఐ నారాయణకు ఘనస్వాగతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డాక్టర్ నారాయణకు రేణిగుంట విమా నాశ్రయంలో శనివారం ఆ పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. విజయవాడలో ఇటీవల జరిగిన జాతీయమహాసభల్లో నారాయణను మూడవ సారి జాతీయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. మూడవసారి జాతీయ కార్యదర్శిగా ఎన్నికై తిరుపతికి మొట్ట మొదటగా విచ్చేస్తున్న సందర్భంగా సీపీఐ నేతలు ఈ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, గోపి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం స్కూల్లో ఫ్రూట్స్ డే

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తిలోని ఎంజీఎం స్కూల్ నందు ఫ్రూట్స్ డే కార్యక్రమాన్ని ప్రీ ప్రైమరీ విద్యార్థులుచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఫ్రూట్స్ బొమ్మలు వేసి వాటి గురించి తెలియజేశారు. అనంతరం ఫ్రూట్స్ బొమ్మలతో ఫోటోలు దిగి విద్యార్థులు ఉత్సాహంతో కేరింతలు వేశారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో ఫ్రూట్స్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయడం హర్షణీయం



విశాలాంధ్ర-తొట్టంబేడు: ఢిల్లీ రైతాంగ ఉద్యమం ఫలితంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయడం హర్షణీయమనని అఖిల భారత రైతు కూలీ సంఘం నేతలు అన్నారు. ఇది రైతుల ఉద్యమ విజయంగా వారు పేర్కొన్నారు. తొట్టంబేడు మండలం చోడవరం గ్రామంలో శనివారం అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యం లో విజయోత్సవ సభ జరిపి ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి వెంకయ్య, సంక్రాంతి వెంకటయ్య మాట్లాడుతూ... ఢిల్లీలో ఏడాదికి పైగా రైతాంగం సాగించిన ఆందో ళన ఫలితంగా కేంద్రంలోని మోదీ తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను 2021 నవంబర్ 19 రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు. ఇది రైతాంగ పోరాట విజయంగా భావిస్తూ ప్రతి సంవత్సరం నవంబర్ 19 రైతులంతా ఈ వేడుకలు చేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగానికి మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామిరెడ్డి, దశరథయ్య,వెంకటరమణయ్య,రాజయ్య, ముని సుందరం, యామాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పాపానాయుడుపేట గ్రామపంచాయతిలో స్వేచ్చాతరన్



విశాలాంధ్ర - ఏర్పేడు: మండలంలోని పాప నాయుడుపేట గ్రామపంచాయతీ నందు సోమ వారం స్వేచ్ఛాత రన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా సర్పంచ్ మేకలతూరు లలితా కరుణాకర్ అధ్యక్షతన" స్వేచ్ఛాత రన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. పాపానాయుడుపేట జడ్పీ హైస్కూల్ వద్ద నుండి స్కూల్ విద్యార్థులతో గ్రామ ప్రజలందరూ మరుగుదొడ్లు వాడుట గురించి స్లొగన్స్ రూపంలో చెప్పుకుంటూ ర్యాలీ చేయడమైనది . ఈ కార్యక్రమం నందు సర్పంచ్ లలితా కరుణాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ బహిరంగ మల విసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు వాడడం వల్ల మీ ఆరోగ్యాన్ని మరియు మీ పరిసరాల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు సాధ్యమవుతుందని తెలియజేయడమైనది. ఈకార్యక్ర మంలో మాజీ సర్పంచ్ తంబా సుబ్రహ్మణ్యం , వైఎస్ఆర్సిపి నాయకులు మేకలుత్తూరు కరుణా కర్, స్కూల్ హెడ్మాస్టర్ జై కుమార్ రెడ్డి ,పంచాయతీ కార్యదర్శి బాలసుబ్రమణ్యరెడ్డి, ప్రధానో పాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాల సిబ్బంది గ్రామ వాలంటీర్లు మరియు మరియు పాఠశాలకు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏర్పేడులో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర- ఏర్పేడు: మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య. ఏపేడు మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామపంచాయతీలో దోమల నివారణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య తెలిపారు .ఏర్పేడు గ్రామపంచా యతీలో శనివారం సాయంత్రం అశోక్ నగర్ శ్రీనివాస నగర్,వైఎస్సార్ నగర్ బజార్ వీధి ,కాపు వీధి, కమ్మ వీధి, యాదవ్ వీధి, పల్లి వీధి,ఇతర జన సమర్థమైన ప్రదేశాలలో ఫాగింగ్ చేపట్టారు. ప్రస్తుత వాతా వరణ పరిస్థితులలో దోమలు విపరీతంగా పెరుగుతున్నం దువల్ల పంచాయితీ ప్రజల శ్రేయస్సు కోసం ఫాగింగ్ చేపట్టినట్లు శివయ్య తెలిపారు. ఏర్పేడు లో ప్రతినిత్యం జనం రద్దీగా ఉండటం వల్ల ప్రయాణికులకు గ్రామపంచాయతీ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కోసం ఫాగింగ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. గ్రామపంచా యతీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నామని ఇందుకు ప్రతి ఒక్కపౌరు డు సహకరించాలి అని నల్లపాలెం శివయ్య విజ్ఞప్తిచే సారు.దోమల లార్వాలు పునరుత్పత్తికాకుండా దోమల నివారణ కోసం ఫాగింగ్ ఇష్టపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అవసరమైన సందర్భాలలో ఫాగింగ్ చేయించడానికి సిద్ధంగా ఉన్నానని అంటువ్యాధులుప్రబలకుండాకూడా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు శివయ్య తెలిపారు.

మేధావులను ఆదర్శంగా తీసుకోవాలి : డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : మేధావులను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు బత్తిని విజయకుమార్, రోటేరియన్ మయూరి శ్యాంయాదవ్, ప్రిన్సిపాల్ హనుమంతరావు, న్యాయవాది అరవ పార్వతయ్య, ట్రస్టు అధ్యక్షుడు తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పొలంబడిపై అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో శనివారం ఐదు మండలాల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల సిబ్బందికి పొలంబడిపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏడీఏ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... అధిక దిగుబడికి రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు అవలంభిచేలా అవగాహన కల్పించాలని సూచించారు. సమగ్ర కలుపు యాజమాన్యం,సస్యరక్షణచర్యలుగురించిఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, ఏవోలు సురేంద్రరెడ్డి, భారతి, ధనుంజయరెడ్డి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

పీజీ అడ్మిషన్ల గడువు పెంపు -రిజిస్ట్రార్ ఆచార్య హుస్సేన్

విశాలాంధ్ర -తిరుపతి ఎస్వీయూ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్వహించిన ఏపీ పీజీ సెట్ - 2022 లో సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 22 వ తేదీ వరకు రిపోర్టు చేయవచ్చని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఓ. మహమ్మద్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీ మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు 19వ తేదీలోపు రిపోర్టు చేయవలసి ఉండగా ఉన్నత విద్యామండలి ఆదేశానుసారు ఈ నెల 22 తేదీ వరకు పొడగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో గూడూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు నాయకులు రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి బాబు, ఏసుపాక పెంచలయ్య, బెజవాడ రమేష్ పాల్గొన్నారు.